# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031. * * *


## - " ప్రధాన నిర్మాణికుడు Master Builder " -

జాయిసీ మోరిస్ By Joyce Morris 09/03/01

తండ్రి మనతో మాట్లాడుతున్న మాట మనలను ఎంతగానో బలపరుస్తుంది. ఆయన నీతో ఏమి చెప్తున్నాడో అది నీవు జీర్ణించు కోవడం అనేది చాలా ప్రాముఖ్యము, అంతేకాదు అది నీజీవితంలో ఒక భాగమైపోవాలి. నీ జీవితంలో ప్రతి అంశముతోను ఆయనకు సంబంధము ఉండే టట్లుగా , ఆయనను పోలి లేని ప్రతి అంశాన్ని దహించునట్లుగా ఆయనను అనుమతించాలి. చాలా సంవత్సరాల క్రితం, నేను ఒక కలగన్నాను. ఆ కలలో ఒక ఇల్లు ఉంది. అది సముద్రము ఒడ్డున కట్టబడివుంది. ఆ కల అంతా నాకు గుర్తు లేదు కాని, దేవుడు నాకు చూపించిన కలలో ఒక భాగము మాత్రము గుర్తు ఉంది. ఆ భాగ మేమిటంటే, ఆ ఇల్లు సముద్రము ఒడ్డున కట్టబడి చాలా తుఫానులుగుండా వెళుతుంది. సముద్రపు అలలు విడువకుండా ఆ ఇంటిపై కొడుతూ ఆ ఇంటిని ఊపేస్తున్నాయి. తుఫానులు విడువకుండా ఆ ఇంటిమీదికి వస్తున్నాయి. చివరకు జరిగినది ఏమిటి అంటే, ఆ ఇంటికి ఏమి జరిగిందో ఏమిటో, ఎన్ని తుఫానులు వచ్చినా ఆ ఇల్లు మాత్రం కదలకుండా నిశ్చలంగా ఉంది. నేను ప్రభువును అడిగాను ఆ ఇల్లు దేనిని చూపిస్తుంది అని. ప్రభువు చెప్పాడు , అది నేను కడుతున్నటు వంటి ఇల్లు. మానవ జాతి అనే సముద్రము వద్ద కడుతున్నాను. ~~ఈ~~ ఇల్లు బలముగా మారాలంటే, చాలా తుఫానులు దీనిమీదికి రావలసి ఉంది. ప్రభువు ఇంకా ఇలా అన్నాడు, " నేను ~~ఈ~~ ఇంటిమీదికి ఒక తుఫాను తరువాత మరొక తుఫానును అనుమతించి, దానిని బలముగా తయారు చేసి, చివరకు తుఫానులు ఆ ఇంటిని ఏమీ చెయ్యలేని స్థితికి తీసుకువస్తాను " ఆయన అన్నాడు, "నేను కడుతున్న ఇల్లు దేవుని రాజ్యము. ఇది నిత్యము నిలిచేది." ఆయన ప్రజలను ఆయన స్వరూపములో కడుతున్నాడు మరియు ఆయన దేనిని కంపింపచేస్తాడో అది కంపిస్తుంది. **హెబ్రీ 1 2;27-29, ఇంకొకసారి అను మాట చలింపచేయబడనివి నిలకడగా ఉండునిమిత్తము అవి సృష్టింప బడియున్నట్టు చలింప చేయబడినవి బొత్తిగా తీసివేయబడునని అర్ధ మిచ్చుచున్నది. అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము. ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు.** ఒక విషయము మాత్రమే నిలుస్తుంది అది ఏమిటి అంటె ఆయన రాజ్యము. ఆయన రాజ్యము తీసివేయబడదు. దేవుడు ఆయన రాజ్యాన్ని ఆయన కుమారులలో స్థాపిస్తున్నాడు. ఆయన స్థాపించే రాజ్యమంతా ఆయనదే. ప్రభువు ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్ధమే. సంతలో నిర్మించబడిన ఇళ్ల ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వాటి ప్రారంభము నుండి నేను ఉన్నాను. అక్కడ జరుగుచున్నది చూచి దిగ్భ్రాంతికి లోనయ్యాను. వాటి నిర్మాణము గురించి వివరించుట నాకు ప్రయాసముగా ఉన్నది.

దేవుడు నిర్మిస్తున్న ఇల్లు ఆయన రాజ్యము. అది ఆయన ప్రజలలో కట్టబడుతుంది. **1 కొరింధీ 15 ; 23 ప్రతీవాడును తన తన వరుసలోనే బ్రతికింపబడును ; ప్రధమ ఫలము క్రీస్తు, తరువాత క్రీస్తు వచ్చినపుడు**

**ఆయన వారు బ్రతికింప బడుదురు.** ప్రతీ ఒక్కరికి ఒక క్రమము ఉంది. దేవుడు ఆయన మహిమతో వచ్చినపుడు ఆయన ప్రధమ ఫలాలను పిలుస్తాడు. ఈ ప్రధమ ఫలాల వాళ్లే దేవుడు కడుతున్న దేవుని రాజ్యము అనే ఇంటిలో భాగస్తులుగా ఉన్నారు అనే విషయాన్ని దేవుడు నాకు చూపిస్తున్నాడు. దేవుడు ప్రధాన నిర్మాణికుడు. ఆయన తన కుమారులలో కొంతమందిని నిర్మాణికులుగా కలిగి యున్నాడు. దేవుని వాక్యాన్ని పరిశీలిస్తే, పౌలు ఒక నిర్మాణికుడుగా మనం చూస్తాం. పౌలు సంఘనిర్మాణమును చేశాడు. సహజంగా కట్టబడుతున్నఇళ్ళు ఏ విధంగా కడుతున్నారో మనం చూస్తాం.

వీధులలో కట్టబడుతున్న ఇళ్ళు మనం చూస్తున్నప్పుడు, అవి చాలా అందవిహీనంగా ఉంటాయి. కాని ఆ ఇళ్ళు కట్టడం పూర్తి అయిన తరువాత మాత్రం చాలా అందంగా ఉంటాయి.

నా సొంత కుమారుడు వాహనపు ఇల్లును(క్యారేజ్ హౌస్) నిర్మించు కున్నాడు. నేను ఆ ఇల్లు చూడటానికి నా కుమారడుతో పాటు నడచి వెళ్లినట్లు నాకు గుర్తు. వారం రోజుల క్రితం నా కుమారుడు ఇల్లు నిర్మించు కోవాలని తలంచాడు. ఇంతలోనే ఆ ఇంటికి అవసరమైనవి అన్నీ సమకూర్చబడటం నాకు ఆశ్చర్యం వేసింది. అంత త్వరగా తయారవ్వ డాన్ని నేను నమ్మలేక పోయాను. ఆ ఇంటికి తుదిమెరుగులు కూడా ఇవ్వడంతో చక్కగా తయారయ్యింది.

ప్రభువు అంటున్నాడు,“ ఆ ఇల్లు ఏ విధంగా తయారు చేయబడి, తుదిమెరుగులు ఇచ్చిన తరువాత నివాసానికి యోగ్యమైనదిగా తయార య్యిందో ఆ విధంగా నా పిల్లలను నేను తయారు చేస్తున్నాను.” ప్రభువు అంటున్నాడు, “నా పిల్లలు నా మహిమలోనికి వస్తారు. అది త్వరలో జరుగుతుంది.”

క్రీస్తు సంఘము ఆయన ప్రభావములో ప్రవేశించాలంటే, కొన్ని శోధనలను , శ్రమలను ఎదుర్కొనవలసి ఉంది. నేను టి.వి లో “హౌస్ మేక్ఓవర్స్” అనే ప్రోగ్రామ్ చూడటం జరిగింది. దానిలో ఆ ఇంటివారు లోపలికి వెళ్ళి 7 రోజులు కన్నీళ్ళు విడవడం ద్వారా ఆ ఇంటివారందరి జీవితాలు మార్చ బడటం, వారు చేసిన దానికి ప్రతిఫలము రావటం జరిగింది. నిజంగా ఆ ప్రోగ్రాం లో దేవుని సన్నిధిని నేను చూడగలిగాను.

దేవుడు నిర్మాణికుడు. ఆయన పునరుద్ధరించే దేవుడు. ప్రభువు అంటున్నాడు, మనము ఆయన ఇల్లు. మనము ఆయన ఆలయాలమై యున్నాము. అందుచేతనే దేవుడు ఈ ఇల్లును తీసుకుని శుద్ధి చేస్తున్నాడు. సహజంగా కూడా ఇళ్ళను నీళ్ళతో శుభ్రము చేయవలసిన అవసరత ఉంది. ఈ చివరి దినాలలో దేవుడు దిద్దుబాటును తీసుకు వస్తున్నాడు. ఎందుకంటే, తీర్పు దేవుని గుమ్మములో ఉంది. అందుచేతనే దేవుడు అమెరికాను 7 సార్లు దాటివెళ్ళాడు. 1993 వ సంవత్సరము నుండి నేను గమనిస్తున్నాను. వరదలతో మొదలు పెడతాను అని ఆయన చెప్పాడు. ఐగుప్తులో తీర్పు ఇచ్చినపుడు దేవుడు ఏ విధంగా పెంచుకుంటూ వెళ్ళాడో ఆ విధంగా తీర్పు ఇస్తాను అవి చెప్పాడు. ఆయన తీర్పు చాలా బలమైనదిగా ఉండుట నేను గమనించాను. మనము కడపటి కాలములో ఉన్నాము అనే విషయము నీవు చూడగలవు. దేవుని కృపకు, దయకు వందనాలు. మనద్వారా దేవుడు పని చేయడానికి మనం అనుమతించాలి. ఫ్లోరిడాలో పరిచర్య చేస్తుండగా హరికేన్స్ దాడికి గురియైన ప్రజలను నేను తీసుకున్నాను. వారు సమస్తము పోగొట్టుకున్నామనే భయము, బాధతో నిండి ఉన్నారు.

ఒక సంవత్సరం క్రితం ఏమి జరిగిందో దేవుడు నాకు గుర్తు చేస్తున్నాడు. టొరాండ లో ఒక రాత్రి గంటకు 60 మైళ్ళ వేగంతో బలమైన గాలి వీస్తుంది. చెట్లు విరిగి నా పాత ఇంటి మీద పడకుండా దేవుడు తప్పించాడు. నేను చెప్పడం మరచిపోయాను. నేను ఆ చెట్లు పడకుండా ఉండాలని ప్రార్ధించాను. మనము ఏదైనా చెయ్యమని ప్రభువును అడిగినప్పుడు దానికి సంభందించిన వివరాలన్నీ మూసివేయాలని నేర్చు కున్నాను.

గంటకు 60 మైళ్ళ వేగంతో గాలి

వీస్తుంది. ఫ్లోరిడాలోని కొన్ని స్థలాల్లో ప్రజలు గంటకు 124 మైళ్ల వేగంతో వీస్తున్న గాలియొక్క భయంకరమైన శబ్దాన్ని వింటున్నారు. 3 రాత్రులు ఆ విధంగా గాలి వీయడాన్ని వారు విన్నారు.

ప్రభువు చెప్తున్నాడు, ప్రజల కొరకు మీరు నిలువబడండి. వారి యెడల దయ గలిగి యుండండి. మనము ప్రార్ధన చేసినప్పుడు చాలా మంది దేవునికి దగ్గరగా రావడం చూస్తాము.

చాలా సంవత్సరాల క్రితం ఫ్లోరిడాలోని జుపిటర్ లో మేము ఉన్నప్పుడు ప్రభువు నాతో ఎందుకు ఆవిధంగా మాట్లాడి యున్నాడో నేను అర్ధం చేసుకోగలను. నేను అలా నడుస్తూ ఒక చోట కూర్చుని నీళ్ళవంక చూస్తూ ప్రభువుతో మాట్లాడుతూ ఉండగా, అకస్మాత్తుగా ప్రభువు నాతో మాట్లాడటం నేను విన్నాను. “ఒక రోజు ఇదంతా నీళ్ళక్రిందికి వెళ్లిపోవడం నీవు చూస్తావు” అనే మాటను నేను విన్నాను. ఆ తరువాత ఈ ప్రదేశంలో హరికేన్స్ గురించి, అక్కడ జరిగిన నష్టాన్ని గురించి నేను విన్నప్పుడు, దేవుడు చెప్పిన మాట త్వరగా జరిగి పోవడం నేను చూశాను.

ప్రభువు ఈ సమయంలో మాట్లాడుతూ ఆయన అంటున్నాడు, “ఈ హరికేన్స్ అనేవి ఒక హెచ్చరిక”. దేవుడు ఈ చిన్న దెబ్బ ద్వారా వారు ఏ విధంగా ఉండాలో తెలియు చేస్తున్నాడు. దేవునితో దగ్గర సంబంధము కలిగి యుండుట చాలా ప్రాముఖ్యము. అంతేకాదు, మన జీవితంలో ఆయన రాజ్యమును స్థాపించుటకు ఆయనకు అనుమతినిచ్చి తుఫానులను ఎదుర్కొనే శక్తిని కలిగి యుండాలి. మీరు క్రీస్తులో లోతైన అనుభవము లోనికి వెళుతున్నపుడు ఆయన మిమ్ములను పరీక్షించడం జరుగుతుంది. ఆ విధంగా చేయడం ద్వారా ఆయన స్వారూప్యంలోనికి మీరు వెళ్ళగలుగుతారు. మీలో కొంతమంది చాలా కష్టాల గుండా వెళుతూ ఉండవచ్చు. నన్ను నమ్మండి, ఇది మీకు శభవార్త. నేను కూడాశ్రమల గుండా వెళుతున్నాను. ఈ విధంగా ఆయన జరిగించడం యొక్కఉద్దేశ్యము ఆయన స్వరూపమును మనలో తీసుకు రావడానికే. దేవుడు నిన్ను ఈ విధంగా బలపర్చడం ఎందుకు అంటే, ఆయన బిడ్డలు ఆయన కొరకు స్థిరంగా నిలువబడి అనేకమందికి పరిచర్య చేయడానికే. నీవు ఎదుర్కొనే ప్రతీ పరిస్థితి కూడా ఒక ప్రాముఖ్యమైన అనుభవమే. నీ వలె సమస్యలలో ఉన్నవారికి పరిచర్య చేయడానికి ఈ అనుభవాలు నిన్ను సిద్ధం చేస్తాయి. అదే మన జీవితంలో ఆయన ఉద్దేశ్యము. అందుకే మనము ఇక్కడ ఉన్నాము. దేవుడు ఆయన మహిమ కొరకు మన ద్వారా పని చేయాలని ఆశపడుతున్నాడు.

నా కొరకు నిర్మించబడుతున్న ఇల్లు గురించి ఆలోచిస్తే నిర్మాణము చేసేవారు కొన్ని తప్పులు చేశారు. రంగులుదగ్గర నుండి మిగిలిన అన్ని విషయాలలోను వారు సరిగ్గా చేయలేదు.

ఇలా ఎందుకు జరిగింది అని నేను ప్రభువును అడిగాను. ప్రభువు చెప్పినది నేను గుర్తుంచుకున్నాను. ఆయన నన్ను పాత ఇంటిలో నుండి బయటకు తీసుకు వచ్చాడు. దీని అర్ధము ఆయన నన్ను నూతన స్వరూపములోనికి తీసుకురావడం. ఆయన బిడ్డలను నూతన స్వరూపములోనికి మార్చడం ద్వారా ఆయన నామము మహిమ పరచబడుతుంది. మా నూతన గృహము యొక్క లాట్‌నెంబరు 1833 రావడం చాలా ఆశక్తికరమైన విషయం. 18 యొక్కఅర్ధము దేవుడు బానిసత్వము నుండి మనలను విడిపించాలని ఆశిస్తున్నాడు. 33 యొక్క అర్ధము రెండంతల పునరుత్థాన జీవము. నా క్రొత్త ఇంటి నిర్మాణములో ఎందుకు వారు అన్ని తప్పులు చేశారు ప్రభువా అని ప్రభువును అడిగాను. ఇంటి నిర్మాణములో జరిగిన తప్పులను బట్టి నాహృదయంలో ఈ ఆలోచనలన్నీ చోటుచేసుకున్నాయి. అప్పుడు ప్రభువు అన్నాడు, “ఇతరులు ఏ విధంగా ఉన్నారో అది నీవు తెలుసుకోవడానికే ఈ విధంగా జరిగింది” అని ప్రభువు జవాబు ఇచ్చాడు. నేను చాలా కలత చెందాను ప్రభువా అన్నాను. దేవుడు అన్నాడు, “నేను ఏ విధంగా బాధపడుతున్నానో నీవు తెలుసుకో ఎన్నిసార్లునేను

నా ప్రజలను వారి బంధకాల నుండి విడిపించాలని ప్రయత్నించాను? అయితే వారు నా మందిరములో (వారి జీవితాలలో) వేరొకదానిని ఉంచాలని ఆశించి నన్ను తొలగించారు. ఎన్నిసార్లు నా ప్రజలు నేను మార్చిన దానిని వారికి అనుకూలంగా మార్చాలని కోరు కున్నారు? ఇశ్రాయేలును చూడు, బానిసత్వమునుండి విడిపించబడిన తరువాత మరల తిరిగి అదే బానిసత్వములోనికి వెళ్లిపోయింది". ప్రభువు అన్నాడు, జాయిసీ, నేను నిత్యత్వాన్ని కలిగియున్నాను. ప్రతి విషయము నానుండి, నాద్వారా వచ్చి మరల నాయొద్దకే వస్తాయి. నేను ఏమి నిర్మిస్తున్నానో అది నాదే. నాకంటె తక్కువది నాకు వద్దు. నేను నిర్మిస్తున్న ఇల్లు నాదే. నా బిడ్డలు ఒక క్రమ పద్ధతిలో వెళ్ళ వలసి ఉంది. నా ప్రియ కుమారుని పోలికలోనికి వారు మార్చబడే వరకు వారిని ఒక క్రమములో ఉంచుతాను. వారికి తుది మెరుగులు ఇచ్చి నా మహిమలోనికి వారిని మారుస్తాను. **కీర్తనలు 127:1 "యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్ధమే. యెహోవా పట్టణమును కాపాడని యెడల దాని కావలి కాయువారు మేలుకొని యుండుట వ్యర్ధమే."** దేవుని చేత నిర్మించబడటానికి అనుమతించడం అనేది వ్యక్తి గతమైనది. ప్రతి ఒక్కరిలోనూ అనేక కట్టడాలను దేవుడు ఉంచాడు. నా యింట అనేక నివాసములు కలవు యోహాను 14:2. నీవు దేవుని ఇల్లు లేదా దేవుని మందిరము అయి ఉన్నావు అని బైబిలు చెప్తుంది, మన శరీరాల ద్వారా దేవునికి మహిమ కలిగే విధంగా ఈ ఇల్లు ఉంటుంది. నీవు ఎప్పటికి నీకు చెందిన వాడవు కావు. ఈ ఇంటి కొరకు ఆయన ధర చెల్లించాడు. ఎందుకంటే నీవు ఆయన కొరకు సృష్టించబడ్డావు. **ప్రకటన 21 :22, "దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు.** దేవుడు నిన్ను తన స్వారూప్యంలోనికి మార్చడాన్ని పూర్తి చేసినప్పుడు దేవాలయముతో ఇక పని లేదు. దేవుడు ఏ విధంగా నిన్ను మార్చాలో ఆ విధంగా నిన్ను మార్చియున్నాడు గనుక దేవాలయం వైపు లేదా వేరొక వ్యక్తి వైపు నీవు చూడవలసిన అవసరం లేదు. దీని అర్ధము ఇతరులు నీలోనే ప్రభువును చూస్తారు. యేసు కూడా ఈ విధంగా అన్నాడు " మీరు నాయందున్న యెడల మీరు తండ్రిని చూస్తారు." యేసుక్రీస్తు మనకు మాదిరి. మనము ఆయనను అనుసరించాలి.

ఈరోజు ప్రభువు నన్ను మీతో మాట్లాడమన్న విషయము ఏమిటి అంటే, ఆయన నిర్మాణికులను లేవనెత్తుతున్నాడు. దేవుడు నిర్మాణికుడు. ఔను, ఆయన నిర్మాణికుడే, కాని ప్రజల జీవితాలలో ఆయన స్వభావాన్ని నిర్మించుటకు ఆయన బిడ్డలను ఆయన లేవనెత్తుతున్నాడు. ప్రభువును గురించిన పరిచర్య జరిగించి ఆయన స్వారూప్యాన్ని ప్రజల జీవితాలలో పునాదిగా వేయడానికి ఆయన బిడ్డలను లేవనెత్తుకొంటున్నాడు. దురదృష్టవ శాత్తు క్రీస్తు సంఘము ఆచారాలు, మానవ బోధలమీద నిర్మించబడుతుంది. మనుష్యుల బోధల మీద నిర్మించబడి ఆవిధంగానే కొనసాగుతుంది. ఆవిధంగా చేయుమని దేవుడు ఎప్పుడూ చెప్పలేదు.

కాబట్టి ప్రభువు సేవకులను లేవనెత్తుతున్నాడు. అపొస్తలుడైన పౌలు కూడా ఆ విధమైనవాడే. పౌలు అన్నాడు, ప్రభువు ప్రధాన నిర్మాణికుడు. ఆయన పునాది వేసాడు. ఇతరులు ఆయన వేసిన పునాదిమీద తమ నిర్మాణములను నిర్మించుకుంటారు అన్నాడు. సంతలో నిర్మించబడుతున్న గృహాలు నేను పరిశీలించాను. వారు ప్రత్యేకమైన సిమెంటు పని పూర్తి చేసినపుడు, మరియొక పనివాళ్ళు వచ్చి చట్రమును అమర్చారు.

ప్రకటన 21 : 12 లో యెరూషలేము ద్వారము గురించి మాట్లాడటం జరిగింది. దేవుని ఆలయము, దేవుని ఇల్లు ఆయినటువంటి యెరూషలేము నిర్మాణములో 12 ద్వారములు ఉంచబడినవి. ఆయన 12 పునాదులు

కలిగియున్నాడు. ఈ 12 పునాదులు 12 మంది అపొస్తలులుగా చెప్పవచ్చు. కాబట్టి ఆయన శిష్యులు బోధించిన, ఉపదేశించిన విషయాలు ఏవైతే ఉన్నాయో, వాటిమీద క్రీస్తు సంఘము కట్టబడింది. ప్రభువు బోధలమీద క్రీస్తు సంఘము కట్టబడింది.

ప్రజలు ఈ సంఘము దగ్గరకు వస్తారు, దేవుడు వారినిపాపము నుండి విడుదల చేసి, వారికి ఆయన బోధిస్తాడు. దేవుని ప్రసన్నతను వారు అనుభవిస్తారు. తరువాత వారు దేవుని ప్రసన్నతను ఏ విధంగా అనుభవించారో దానిని గురించి వారు ఇతరులకు బోధించవలసివుంది. వారు ఏమి నేర్చుకున్నారో దానిని అనుసరించడం మొదలు పెడతారు. దేవుని స్వరాన్ని ఎలా వినాలో చాలామందికి తెలియదు. కొంతమంది అనుకుంటారు, మనము క్రొత్తగా వచ్చాము కాబట్టి ఎప్పుడూ దేవుని దగ్గరకు వెళ్ళేవాళ్ళతోనే ఆయన మట్లాడతాడు అనుకుంటారు. కొన్ని వారాల క్రితం నేను ప్రార్ధనా కూడికలో ఉండగా వారు ఇలా అన్నారు, దేవుడు మాట్లాడతాడు అని మేము ఎప్పుడూ వినలేదు, అంతేకాదు, నీవు అసాధారణమైన మంత్ర విద్య కలిగినదానవని అనుకున్నాము అన్నారు. వారు దేవుని యొక్క ఉపదేశాలు, ప్రణాళికలు గురించి తెలియనివారు. ఆయనమార్గాలను మనకు బోధించడం ద్వారా ఆయన మరల మరల మనతో సంబంధాన్ని కలిగియుంటున్నాడు. ఆయన ఉపదేశాలు మనకు ఇస్తూ, ఆయన మనలో పని చేనస్తూ మనలను మారుస్తున్నాడు. దేవుడు నీకు ఏమి నేర్పించాడో అదే విషయాన్ని ఇతరులకు బోధించుటకు, నీ అనుభవాలను ఇతరులకు తెలియచేయుటకు నీవు సామర్ధ్యమును కలిగియుంటావు.

ఒక గృహాన్ని కడుతున్నపుడు ఏ విషయాలు చోటు చేసుకుంటాయో నేను ఆలోచించడం మొదలుపెట్టాను. ఒక గృహము కడుతున్నపుడు వేరు వేరు దశల ద్వారా చేయవలసివుంది. మొదట అడుగుమట్టము, తరువాత గోడలు, తరువాత పైకప్పు ఈ విధంగా వేస్తారు.

దేవుడు ఇల్లును కడుతున్నపుడు ఎలాంటి శబ్దము వినబడదు. కనీసం సుత్తె శబ్దము కూడా నీవు వినలేవు. ఎందుకంటే, ఆయన ఆత్మతో కడతాడు గనుక. దేవుడు ఆయన ఆత్మద్వారా, ఆయన వాక్యము ద్వారా నీలోనూ నాలోనూ పని చేస్తున్నాడు. ఆ విధంగా ఆయన ఇల్లును నిర్మిస్తున్నాడు. దేవుడు ఆయన ప్రజలను విడిపించినందుకు నిజంగా దు:ఖ పడ్డాడు. ఆయన వారికి స్వేచ్చను కలిగించి వారు ఆయనను తెలుసుకొనేటట్లు చేశాడు కాని వారు మరల తిరిగి వారు విడిచి వచ్చిన లోకములోనికి లేక బంధకాలలోనికి తిరిగి వెళ్ళిన కారణంగా ఆయన చాలా దు:ఖించాడు.

దేవుడు ఇచ్చే తుదిమెరుగులు ద్వారా ఆయన ప్రభావము యొక్క ప్రత్యక్షతలోనికి ఆయన బిడ్డలను తీసుకురావటానికి సిద్ధంగా ఉన్నాడు. ఆయన ఇచ్చే తుదిమెరుగులు వలన ఆయన భ్రావము యొక్క ప్రత్యక్షత చోటు చేసుకుంటుంది. నీ నడక ద్వారానే కొన్ని ప్రత్యక్షతలున్నాయి. దేవుడు నీ జీవితంలో ప్రతీ దినము ఆయనను ప్రత్యక్షపరచుకుంటాడు. మన జీవితంలో ఆయన పరిపూర్ణత గురించి నేను మాట్లాడుతున్నాను.

నీలో, నాలో ఇది ఒక విధానము ద్వారా జరుగుతుంది. ఎవరు ఆయన యొక్క స్వరూపమును కట్టుకొనుటకు అనుమతిస్తున్నారో, ఎవరు అనుమతించడం లేదో నీవు తెలుసుకోగలవు. ఈరోజు, ఈ రక్షణను నీవు చూడగలవు. పడిపోతున్నవారిని నీవు చూస్తావు. ఎవరయితే ఆత్మలో పడిపోతున్నారో వారు వారిలో ఉన్న పాపపు పరుషుడు బయలు పరచబడుతున్నాడు. పాపము అనేది వ్యక్తిగతమైనది. వారు వారి సొత్తు కాదు, వారు దేవుని ఆలయము అనే అవగాహన లోనికి రాకుండా చేనస్తుంది.అలాంటి వారు వారి జీవితంలో వారి యిష్టాన్ని వదలి దేవుని చిత్తాన్ని అనుసరించలేరు. వారు వారియొక్క జీవితము దేవుని అధీనములో ఉందని, వారు ఆయింటి యజమానికాదు అనే అవగాహన లోనికి రారు. <u>**థెస్సలోనీకయులకు వ్రాసిన 2 వ పత్రిక 2 వ**</u>

**అధ్యాయము 3,4 వచనాలు పాపపు పురుషుడు గురించి వెల్లడి పరుస్తూ ఉన్నాయి. ఈ పాపపు పురుషుడు తాను దేవుడనని తన్ను కనపరచు కొనుచు దేవుని ఆలయము లో కూర్చుండును**. ఇది చాలా ఆశ్చర్యముగా ఉండవచ్చు. కాని ఇలాంటి పరిస్థితి నీలోను, నాలోను జరుగుతుంది.

దేవునికి వ్యతిరేకముగా వెళ్ళకూడని మార్గాలవైపు నీ మనస్సు వెళ్ళడం ఎన్నిసార్లు నీవు గమనించ లేదు? నీ కుటుంబము, నీ ఉద్యోగము మొదలగు వాటి కొరకు నీ గురిని నీవు కోల్పోయావు. నీ భార్యను, లేదా నీ భర్తను, నీ పిల్లలను సంతోష పెట్టడానికి నీవు వెళ్ళకూడని స్థలాలకు వెళ్ళావు. మొదట దేవుని మాత్రమే సంతోషపెట్టాలని నీకు తెలుసు. దేవునికి సంబంధించిన విషయాలు కాకుండా ఇతర విషయాలవైపు తిరిగిన వెంటనే నీవు చేస్తున్న దానిలో జీవం ఉండదని, అది సారం లేనిది అని కూడా నీకు తెలుసు. నీకు ఉన్న అవకాశమును బట్టి నీ యిష్టానికి నీవు లొంగిపోయావు. అదే క్రీస్తు విరోధి. నీవు దేవుని చిత్తాన్ని తిరస్కరించినపుడు క్రీస్తు విరోధి పని జరిగిస్తాడు. విరోధి అనగా స్వచిత్తము, అది క్రీస్తుకు వ్యతిరేకమైనది. ఇది చాలా సులభమైనది. నీ స్వచిత్తము దేవునిలో దహించబడిందని నీవు గ్రహించి నపుడు, ఇక నీ యిష్టము అక్కడ ఉండదు, దేవుని చిత్తమె ఉంటుంది. నీ పోరాటము, నీ శ్రమలు నీకు భారముగా ఉండవు. నీవు ఇహలోక సంబంధముగా మరణించినపుడు మాత్రమే ఇది జరుగుతుంది. పాత మనిషి అయినటువంటి ఆదామును నీవు పాతిపెట్టాలి.

ప్రపంచంలో చాలా కలత ఉంది. ఏ ఇల్లు పడిపోతుందో నీవు చూడటం మొదలు పెట్టాలి. దీని గురించి ఆలోచించటానికి ఇక్కడ ఒక లేఖనం ఉంది. **లూకా 6:46 నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక - ప్రభువా,ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?** యాంప్లిఫైడ్ బైబిలు ఇలా చెప్తుంది. నేను చెప్పు మాటలు సాధన చెయ్యకుండా ఎందుకు నన్ను ప్రభువా అని పిలుస్తారు? సంవత్సరాల తరబడి వారం వారం ప్రార్థనా సమావేశమునకు వచ్చినపుడు చాలా ఉపదేశాలు లేదా చాలా వాక్యాన్ని వింటారు. వారం వారం ప్రతి ఒక్కరికి దేవుని ఉపదేశాలు ఇవ్వబడతాయి. వాటిని మనం మన జీవితాలకు అన్వయించుకోవాలి, సాధన చెయ్యాలి. ఆయన ఏమి చెప్పియున్నాడో వాటిని సాధన చెయ్యవలసి ఉంది.

నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా అని నన్ను పిలచుట ఎందుకు? నా యొద్దకు వచ్చి, నామాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును ఎవని పోలియుండునో మీకు తెలియ జేతును. ఆయన మాట విని ఆయన చెప్పినట్లుగా చేసే వ్యక్తి ఎలా ఉండునో ఆయన తెలియజేస్తున్నాడు.

ఆయన చెప్పినట్లు చేసే వ్యక్తులు వారి విశ్వాసాన్ని వదిలిపెట్టరు కాబట్టి దేవుడు వారిని వారి కష్టాలలోనుండి విడిపించడం నీవు చూస్తావు.

**లూకా 6:48 వ వచనము వాడు ఇల్లు కట్టవలెననియుండి లోతుగా త్రవ్వి బండ మీద పునాది వేసిన వాని పోలియుండును**. ఈ వాక్యము మీరు ఇంతకుముందు చదివి యుంటారని నాకు తెలుసు. అయినా ఈ విషయాన్ని మరల ఒకసారి చూద్దాం. ఇంటి పునాది అనేది చాలా ప్రాముఖ్యమైనది. పునాది సరిగ్గా లేకపోయినట్లయితే ఇల్లు గట్టిగా ఉండదు. ఈ దినాలలో కట్టబడుచున్న ఇళ్ళు ఇదివరకటి ఇళ్ళులాగా స్థిరంగా ఉండుట లేదు. **మత్తయి 13:5 చూడండి. కొన్ని చాలా మన్నులేని రాతినేలను పడెను. ఈ విత్తనము దేవుని వాక్యము**. ప్రతి వారం ప్రభువు ఆయన వాక్యాన్ని నీ మనస్సులో నాటుతున్నాడు. వాక్యము చెప్తుంది, "కొన్ని మన్ను కొద్దిగా ఉన్నటువంటి రాతి నేలను పడ్డాయి". అక్కడ లోతు లేదు. వాటికి వేరులు లేవు. నీవు రాతి నేలలో తోటను నాటినట్లయితే విత్తనము నేల లోతుకు వెళ్ళనందున దానికి ఎదుగుదల ఉండదు. కాబట్టి దేవుని వాక్యము నీ మనస్సు లోతులోనికి వెళ్ళగలగాలి. అందుకే మనము ఆయన వాక్యాన్ని దివారాత్రము ధ్యానించాలని ప్రభువు

అంటున్నాడు. నీవు వాక్యాన్ని ఎంత ఎక్కువ ధ్యానం చేస్తావో అంత ఎక్కువగా దేవునిలో లోతైన అనుభవములోనికి వెళతావు. వాక్యాన్ని కంఠస్థము చెయ్యడం గురించి నేను చెప్పడం లేదు. చాలామంది కంఠస్థము చేస్తారు. చాలా కాలం క్రితం దేవుడు నాతో మాట్లాడి, జాయిసీ, నీవు వాక్యాన్ని కంఠస్థము చేయనవసరం లేదు. ఈ మాట దరిదాపుగా నా హృదయాన్ని బ్రద్దలు చేసినట్లయింది. ఎందుకంటె సేవకులు ఒకవైపు కంఠస్థం చేసిన వాక్యాలను ఉదహరిస్తూ, రెండవ వైపు మృదువుగా మాట్లాడతారు. నేను అన్నాను, ప్రభువా, చూడటానికి నన్ను బుద్ధిహీనురాలిగా చేస్తున్నట్లుంది అన్నాను. అప్పుడు ప్రభువు ఇలా అన్నాడు, నీ మనస్సు ఒక ఫైలు వంటిది. నీవు ఈ లేఖనాలన్నిటిని కంఠస్థము చేసినట్లయితే, వాటిని నీమనస్సులో చేర్చి పెడతావు (నీ ఫైలులో) నేను పంపించిన వారు ఎవరైనా నీ దగ్గరకు వచ్చినపుడు వారి పరిస్థితికి తగిన లేఖనాలను నీ ఫైల్లోనుండి తీస్తావు. ఈ విధంగానే కొంతమంది సేవకులు నా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఈలాంటి వారు లేఖనాలను కంఠస్థము చేసి వారి సొంత జ్ఞానముతో బోధిస్తారు. వారు పరిశుద్ధాత్మమీద ఆధార పడకుండా వారికి జ్ఞాపకములో ఉన్న ప్రత్యేక లేఖనాన్ని తీసుకు వస్తారు. ఏదైనా ఒక విషయాన్ని నీవు గుర్తు పెట్టుకోవాలని నేను కోరుకున్నప్పుడు, అవసరమైనప్పుడు పరిశుద్ధాత్ముడు దానిని నీ మనస్సులోనికి తీసుకు వస్తాడు మరియు అది నానుండి వచ్చినది అని నీవు తెలుసుకుంటావు. లేఖనం గురించి ఆలోచించుకుంటు అక్కడే ఉండవలసినఅవసరం లేదు. నీవు చెప్పేది ఆ నీవుచెప్పేదిఆ వ్యక్తి స్వీకరించకపోయినట్లయితే, దేవుని కొరకు నీవు వాడబడుతున్నావని గ్రహించకపోయినట్లయితే నీవు బాధ పడవలసిన అవసరం లేదు. నేను నీతో చెప్పినది చెయ్యి.

దేవునితో నడిచే విషయంలో ప్రతి వ్యక్తి బాధ్యత కలిగియున్నాడు.

**<u>మత్తయి 13:21 లో అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంత కాలము నిలచును.</u>** సహజంగా కొన్ని చెట్లకు వేరు లేకపోవడం నీవు చూస్తావు. వేరులు నేల లోతుకు వెళ్ళకుండా నేలపైనే ఉంటాయి. ఇలాంటి వాటిమీద గాలి తుఫాను వచ్చినప్పుడు అవి స్థిరంగా నిలబడి ఉండలేవు. దేవుడు అంటున్నాడు, "నీ వేరు లోతుకు వెళ్ళగలగాలి. దేవునితో నీ సంబంధము లోతైన అనుభవములోనికి వెళ్ళగలగాలి. దేని చేతను కూడా కదిలించబడకుండా ఆపద్దినమందు శక్తిమంతులుగా నిలబడగలగాలి. "**<u>ఎఫెసీ 6:13 అందుచేత మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తమును నెరవేర్చినవారై నిలువబడుటకు శక్తిమంతు లగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.</u>**"

దేవునిలో లోతైన అనుభవములోనికి నీవు వెళ్ళాలని ఆశించినట్లయితే, మొదట ఆయనను తెలుసుకోవడానికి ప్రయత్నించు. నా అవగాహనను బట్టి లేదా నేను తెలుసుకున్నదానిని బట్టి కాక, నీకొరకు నీవు ఆయనను తెలుసు కోవాలి. దేవుని వాక్యమును నీవు అనుభవించాలి. దేవుని వాక్యమును నీవు అనుభవిస్తూ, దానిలో నడచి నట్లయితే ఆ వాక్యము నీకు జీవాన్ని తీసుకువస్తుంది. ఎవరో నాకు ఒక చిత్రాన్ని తీసుకు వచ్చి ఇచ్చారు. ఆ వ్యక్తి నాతో ఇలా అన్నాడు, జాయిసీ, ఇది నీ జీవితము. ఈ చిత్రము ఎలా ఉంది అంటే, ఒక బండ ఉంది, దానిమీద సిలువ, బైబిలు పట్టుకుని ఉన్న ఒక స్త్రీ, దాని చుట్టూ గాలి వీస్తుంది. సముద్రపు అలలు దాని మీదికి వస్తున్నాయి. కాని ఈ స్త్రీ, సిలువ, బండ మాత్రం కదలడం లేదు. దేవునితో నీకు ఉన్న సంబంధము ఆయన ఇచ్చిన వాక్యమును పట్టుకుని వ్రేలాడేలా చేస్తుంది. ఆయన నీకు ఇచ్చిన అవగాహనను, జ్ఞానమును అంతటిని గురించి ఆలోచించు. ఆ అవగాహన జ్ఞానము, ఆయనయందు నీవు ఉంచిన నమ్మిక స్థిరంగా నిలబడేటట్లు చేస్తుంది. నీకు ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులు నిన్ను కుదిపేస్తాయి. అయినా నీవు స్థిరంగా నిలబడుటకు శక్తి కలిగియుంటావు. నీకు సంభవించిన పరిస్థితులు, నీ

సమస్యలు నిన్ను ఏమాత్రము కదిలించలేక పోయాయి అనే విషయాన్ని ప్రజలు చూస్తారు. భయము, ఆందోళన నీలో కనిపించక పోవటం వాళ్ళు చూస్తారు. దేవుడు నీ ఇంటిమీద తుఫానులు రప్పించి ఒక పరీక్ష తరువాత మరొక పరీక్షను నీ జీవితంలోనికి అనుమతిస్తాడు. చివరిగా తుఫానులు తొలగి పోయినప్పుడు ఇదంతా నీ మంచికే జరిగిందని నీవు గ్రహిస్తావు. **లూకా 6:48 వాడు ఇల్లు కట్టవలెనని యుండి లోతుగా త్రవ్వి, బండ మీద పునాది వేసిన వాని పోలియుండును. వరద వచ్చి ప్రవాహము ఆ ఇంటి మీద కొట్టినను అది బాగుగా కట్టబడి నందున దాని కదిలింపలేక పోయెను**. ఈ ఇల్లు కదిలించ బడలేదు ఎందుకని? బండమీద పునాది వేయబడింది కాబట్టి కదిలింప బడలేదు. పునాది చాలా ప్రాముఖ్యమైనది.

దేవుని బిడ్డలు వారి పునాదిని సరియైన రీతిలో వేసుకోవాలి. మీలో కొంతమందికి తెలుసు అది ఏమిటి అంటే, పునాది సరిగ్గా లేకపోతే దేవుడు వారిని మరల వెనక్కి తీసుకు వచ్చి వారి పునాదిని సరిచేస్తాడు. 12 గోత్రములుగా చెప్పబడుతున్న 12 గుమ్మములు గుండా నీవు వెళ్ళవలసి ఉంది. **ప్రకటన 21 : 11 దానియందలి వెలుగు ధగధగ మెరయు సూర్య కాంతము వంటి అమూల్య రత్నమును పోలియున్నది. 21:12 ఆ పట్టణమునకు ఎత్తైన గొప్ప ప్రాకారమును, పండ్రెండు గుమ్మములును ఉండెను. ఆ గుమ్మముల యొద్ద పన్నిద్దరు దేవదూతలుండిరి, ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆ గుమ్మములమీద వ్రాయబడి యున్నవి**. నీవు దేవునిలో నిలువ బడటానికి ఇది తాళపు చెవి. దేవునిలో ఉండే అనుభవాన్ని గురించి ఇక్కడ చెప్పబడుతుంది. వారిలో ప్రతి ఒక్కరి అనభవాలు (ప్రతి ఒక్క గుమ్మము) నీ జీవితాన్ని మార్చడానికి ద్వారము లాంటిది. ఆయన స్వభావాన్ని, ఆయన గుణాలను, ఆయన మార్గాలను నీలోను నాలోను కడుతున్నాడు. ఇల్లు కదిలించ బడకుండా స్థిరంగా నిలబడాలంటే దాని పునాది మానవ పునాదిమీద కాని, ఆచారాలు అనే పునాదిమీద కాని సిద్ధాంతాలమీద కాని ఉండకూడదు కాని క్రీస్తు పునాది మీద ఉండాలి. కొంతమంది మత సంబంధమైన వారు నిన్ను ద్వేషించి నిన్ను క్రిందికి పడద్రోయడానికి ప్రయత్నిస్తారు. నీవు వారికి ఒక్క మాట కూడా వాక్యమును గురించి చెప్పనవసరం లేదు. వారు నిన్ను ఇష్టపడరు ఎందుకంటే వారి రాజ్యానికి నీవు భయకారణముగా ఉన్నావు. ధర్మశాస్త్రాన్ని దేవుడు మత సంబంధమైన వారికొరకు అనుమతిస్తాడు. **1 తిమోతి 1 :9 "ధర్మశాస్త్రము ధర్మ విరోధులకును అవిధేయులకును అపవిత్రులకును మత దూషకులకును నరహంతకులకును, వ్యభిచారులకును, పురుష సంయోగులకును, మనుష్య చోరులకును, అబద్ధికులకును అప్రమాణికులకును హితబోధకు విరోధియైనవాడు మరియెవడైనను ఉండిన యెడల అట్టివానికి నియమింపబడెను గాని, నీతి మంతునికి నియమింప బడలేదని యెవడైన యెరిగి"**, ధర్మశాస్త్రము నీ స్కూలు మాస్టారు వంటిది. ధర్మశాస్త్రాన్ని నీ స్కూలు మాస్టారు లాగా ఎలా అనుమతించాడో అదే క్రమంలో చివరిగా నీవు దేవుని కనుగొనే స్థలానికి నిన్ను తీసుకు వస్తాడు. ఎందుకనగా నీవు ప్రతి ఆదివారం చర్చికి వెళతావు, కాని నీలో మార్పు అనేది నీకు కనబడదు. వారం వారం అలవాటుగా మాత్రమే వెళతావు. చివరిగా ఆయన నిన్ను మేల్కొలిపి ఆ పరిస్థితినుండి నిన్ను బయటకు రప్పించి ఆయన రాజ్యములోనికి నిన్ను నడిపిస్తాడు. దేవుడు ఆయన ఇల్లును నిర్మిస్తున్నాడు. ఎక్కడ నిర్మిస్తున్నాడు? కొండలకంటె పర్వతాలకంటె ఎత్తైన స్థలములో ఆయన ఇల్లు లేదా ఆయన మందిరాన్ని స్థాపిస్తున్నాడు. **యెషయా 2:2 "అంత్య దినములలో పర్వతములపైన యెహోవా మందిరపర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్త**

**బడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్య జనులు దానిలోనికి వచ్చెదరు. 2 : 3 ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేము లోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్ళును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పు కొందురు.**" దేవుని రాజ్య సూత్రాలు ఏమిటో అవి యేసుక్రీస్తు మరియు ఆయన శిష్యులు ద్వారా చెప్పబడ్డాయి. ఆయన రాజ్యాన్ని ఆయన స్థాపిస్తున్నాడు. అది మానవ హృదయంలో స్థాపించబడుతూ ఉంది. నీవు దేవుని మందిరము అని నిజంగా అర్థం చేసుకుంటే ఇది ఆయన మందిరము, ఆయన శరీరము అని నీవు చెప్పగలవు. అంతేకాదు, ఈ మందిరాన్ని నేను ఎలా ఉపయోగిస్తున్నాను అని నీవు పరిశీలన చేసుకోగలవు. కొంతమంది విగ్రహాలతో ఈ మందిరాన్ని అపవిత్ర పరచుకొంటున్నారు. విగ్రహము అంటే ఏదైనా కావచ్చు (తలంపు). అది నీమనస్సును దహించి నీవు పూర్తిగా దానికి లోబడేటట్టు చేస్తుంది. నీ శక్తి అంతా నీ తలంపు వైపు మళ్ళించబడి ప్రభువు నుండి నిన్ను వేరు చేస్తుంది. నీవు స్పష్టమైన మనస్సును కలిగియుండలేవు. నీవు ఏ మార్గంవైపు మళ్ళించబడ్డావో దానినే దైవ సమానముగా ప్రేమిస్తావు. ఇది నీ ఉద్యోగము అయి ఉండవచ్చు, లేదా నీ పిల్లలు, నీ మనవలు, నీ కుటుంబములోని ఇతర సభ్యులు, తల్లి, తండ్రి, భార్య లేదా భర్త. ఇలా ఏవరైనా కావచ్చు. ఈ విధంగా నీవు ఉన్నప్పుడు దేవుని స్వరాన్ని వినలేని స్థితికి వస్తావు, అంతేకాకుండా ఆయన సహాయము చేత నడిపించబడే సామర్థ్యమును కూడా కోల్పోతావు. వాస్తవానికి దేవునికంటె ఎక్కువగా నీవు దేనిని ఆరాధిస్తావో అదే నీ జీవితంలో విగ్రహము. దేవుడు అంటున్నాడు, ఆయనను ఆత్మతో సత్యముతో ఆరాధించాలి అని. నీవు ఆత్మలో సత్యములో లేకపోయి నట్లయితే ఆయనను ఆత్మతో సత్యముతో ఆరాధించలేవు.

మనము ఆయన మందిరమై యున్నాము. ఆయన మందిరము ప్రార్థనామందిరముగా ఉండును. ఔను, మనము వారంలో కొన్ని రోజులు ప్రార్థనా కూడిక కలిగియుంటాము. దేవునికి వందనాలు. తెల్లవారు జామున నాలుగు గంటలకు ప్రార్థించటానికి దేవుడు నిన్ను ప్రేరేపించవచ్చు. మధ్యాహ్నము లేదా సాయంకాలము మనము వీధి, బయటకు వెళుతున్నప్పుడు మనం ప్రార్థిస్తాము. ఆయన సంతోషించు నట్లుగా ఆయనలో భాగమై యున్నందుకు దేవునికి వందనాలు. ఎందుకు అంటే అది ఆయన మందిరము, అది నీది కాదు. "నేను ఏమి చెయ్యాలని ఆశిస్తున్నానో అది మీ ద్వారా చెయ్యనివ్వండి" అని ప్రభువు అంటున్నాడు.

కొన్ని సార్లు నేను ఒక చోటికి వెళ్ళి ఏదో తినాలని అనుకుంటాను కాని ప్రభువు వద్దు అని చెప్తాడు. తరువాత నేను వేరే స్థలానికి వెళతాను.

జీవితంలో ఆనందించడానికి మనకు దేవుడు కావలసినంత ఇచ్చాడు. ఆయన వెలుగు ఎక్కడ ప్రకాశించాలో అక్కడికి వెళ్ళడానికి దేవుడు మార్గం చూపుతాడు. దేవుడు ఒక ప్రత్యేకమైన స్థలానికి నిన్ను పంపించినట్లయితే అక్కడ ఎవరో ఒకరు నీ ద్వారా ఆశీర్వదించబడటానికై నీ కొరకు ఎదురు చూస్తారు.

ఆయన కాంతిని ఎక్కడ ప్రకాశింప చేయాలో ఆయనకి తెలుసు. ఎక్కడ అవసరత ఉందో ఆయనకు తెలుసు. మనం చేసే ప్రతీ దానిలో ఆయన ఉండాలని ఆశిస్తున్నాడు. ఇది ఆయన ఇల్లు, ఆయన నిన్ను ఎలా నడిపిస్తున్నాడో నీకు తెలియదు. ప్రతీరోజూ ఒక సాహసమే.

దేవుడు తన మందిరాన్ని లేదా తన ఇల్లును నిర్మిస్తున్నాడు. ఆయన తన మందిరాన్ని పూర్తి చేసిన తరువాత ఏ విధంగా ఉంటుందో **యెషయా 2:1 లో చూడగలవు. "యూదాను గూర్చియు యెరూషలేమును గూర్చియు ఆమోజు కుమారుడైన యెషయాకు దర్శనము వలన**

**కలిగిన దేవోక్తి అంత్య దినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్త బడును.**" యేసుక్రీస్తు రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు. ప్రభువు మందిరము పర్వత శిఖరముపై స్థాపించబడుతుంది. క్రీస్తు మనస్సును నీలోను నాలోను ఆయన స్థాపిస్తున్నాడు. అంతేకాదు మన మనస్సులను క్రీస్తు మనస్సులోనికి మారుస్తున్నాడు. గతించిన కొన్ని సంవత్సరాలలో నేను గమనించినది ఏమిటి అనగా నేను ప్రజల మధ్యలో నడుస్తున్నాను కాని వారు ఉన్న స్థితిలో నేను లేను. నీవుకూడా ఈ విషయాన్ని భౌష్యా అనుభవించే ఉంటావు. నేను ఏమి మాట్లాడుతున్నానో మీకు అర్థం అవుతుందా? నీవు ఆత్మలో నడుస్తున్నావు కావున వారున్న స్థానంలో నీవు లేవు. యేసుక్రీస్తు జనసమూహాలమధ్య నడుస్తున్నప్పుడు ప్రజలయెడల ఆయన చూపిన కనికరము ప్రేమ నీవు కూడా కలిగి ప్రజల భారములను నీవిగా తీసుకుని వారియెడల కనికరాన్ని కలిగియుంటావు. యేసుక్రీస్తు దేవుని మనస్సును కలిగియున్నాడు.

చాలామంది లోకసంబంధమైన మనస్సుతో ఉన్నారు. వారు శ్రమలలో ఉన్నారు. శుభవార్త ఏమిటి అనగా దేవునితో నడవడంనేర్చుకున్నాము. మనము ఎంత ఆశీర్వదించబడిన వారమో మనము గ్రహించలేము.

నార్త్ కరోలినాలోని ఒక సహోదరి నుండి ఒక ఫోను వచ్చింది. ఆమె ఏమి చెప్పిందంటే, ఫ్లోరిడాలో చాలామంది ప్రజలు ఉన్నారు (తుఫానులు, హరికేన్లు బారిన పడినవారు). వారికి ప్రార్థన ఎలాచెయ్యాలో, ఎలా దేవునితో మాట్లాడాలో కూడా తెలియదు. వారు అక్కడ ఉండాలో , లేక ఆ ప్రదేశాన్ని విడిచి పెట్టాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారు. దేవుని స్వరం ఎలా వినాలో వారికి తెలియదు అని చెప్పింది. కొన్నిసార్లు ఒక మంచి విషయాన్ని నీవు పొందుకున్నప్పుడు, దేవుడు నిన్ను దీవించాడు అనే విషయాన్ని మర్చిపోతావు. ఆయనలో నీవు ఏమి కలిగియున్నావో దానినిబట్టి ఆయన అభినందిస్తున్నాడు. లేఖనాలలో ఈ విధంగా ఉంది. "పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు". అనేకదేశాల ప్రజలు ప్రభువు మందిరములోనికి ప్రవాహముగా వస్తున్నారు. దేవుడు నీ మీదే పనిచేస్తున్నాడు అని ఎందుకు అనుకుంటున్నావు. దేవుడు యెష్షయి వేరును ఉపయోగించుకుంటున్నాడు అని నీకు తెలుసా? దేవుడు కృప గలిగిన వాడు. **యెషయా 11 : 10 "ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు విచారణ చేయును, ఆయన విశ్రమ స్థలము ప్రభావము గల దగును".జకర్యా 6:12 "అతనితో ఇట్లనుము సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చునది ఏమనగా - చిగురు అను ఒకడు కలడు, అతడు తన స్థలములో నుండి చిగుర్చును, అతడు యెహోవా ఆలయమును కట్టును.**" దేవుడు ఏమి చెప్తున్నాడో ఆ విధంగా ఆయన మందిరాన్ని అనగా నీ జీవితాన్ని నీవు నడిపించుకోలేక పోయినట్లయితే మరొకరి మందిరాన్ని నీవు ఎలా కట్టగలవు? ప్రజలు నిన్ను గమనిస్తూ ఉంటారు. నీ నడకను వారు చూస్తారు. దేవుడు నీకు బోధించిన విషయాన్నే నీవు మాట్లాడుతున్నావో లేదో నీ కుటుంబ సభ్యులు, నీ స్నేహితులు నిన్ను గమనిస్తూ ఉంటారు. ప్రభువు వాక్యానుసారంగా నీవు నడుస్తున్నావో లేదో నిన్ను పరిశీలిస్తూ ఉంటారు.

దేవుడు ఏమి చెప్పియున్నాడో అదే చేసేటట్లుగా ఆయన బిడ్డలలో పని జరిగిస్తున్నాడు. చాలా కఠినమైన దెబ్బలు వారు అనుభవించారు. తరువాత విధేయతను నేర్చుకున్నారు. వారు బాధననుభవించిన విషయాలను బట్టి విధేయతను నేర్చుకోగలిగారు. చివరిగా వారు ఇలా అంటారు, నేను గాయపడిన స్థితి ఇక చాలు. నేను విధేయత కలిగి యుండాలనుకుంటున్నాను అంటారు. విధేయత ఆశీర్వాదాలను తెస్తుంది. అవిధేయత

నరకానికి తీసుకెళుతుంది. ఈ గొప్ప పాఠమును నీవు నేర్చుకున్నప్పుడు, నీవు నిజంగా దేవునిలో జీవిస్తున్నావని ప్రజలు తెలుసుకుంటారు. దేవుని కృపవలన నీవు ఈ పాఠమును కలిగియున్నావు. ఈ వ్యక్తి ఇలా మాట్లాడుతుందేమిటి అని కొంతమంది అనుకొనవచ్చు. నేను ఇలాంటి పరిస్థితులగుండా వెళ్ళలేదు అని కొంతమంది అనవచ్చును. కాని చాలామంది శ్రమల గుండా వెళ్ళడం నేను చూశాను. మంచిది, చర్చి (సంఘము) కూడా శ్రమల గుండా వెళ్ళవలసి ఉంది. మనుష్య కుమారుడు కూడా మొదట శ్రమల ద్వారా వెళ్ళవలసి వచ్చింది. శ్రమల తరువాత ప్రభువు రాక. " **మత్తయి 24 : 29 ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతిని ఇయ్యడు, ఆకాశము నుండి నక్షత్రములు రాలును, ఆకాశ మందలి శక్తులు కదిలించ బడును**."

ఒక నీటి ప్రవాహము నదిని తెరుస్తుంది. ఈ నది ఇప్పటికే తెరువబడి ఉంది. వాక్యము ఈ విధంగా చెప్తుంది, జలాలు దావీదు మందిరములోనుండి తెరువబడి ఇశ్రాయేలు మందిరాన్ని శుభ్రము చేస్తాయి. యెరూషలేముయొక్క సమస్త పాపములనుండి శుభ్రము చేస్తాయి. ఈ జలాలు ప్రభువు మందిరములో ఉన్న ప్రతీ విగ్రహాన్ని తుడిచిపెడతాయి. దేవునికి స్తోత్రము.

నేను ఏమి చెప్తున్నానో మీరు వింటున్నారా? వాక్యము చెప్తుంది, ఇది దేవునిపిల్లలను మోసపరచే ప్రవచనాలను తొలగిస్తుంది. అందుకే ఆయన బిడ్డలలో ఆయన పని జరిగిస్తున్నాడు.ఆయన స్వారూప్యం లోనికి నిర్మించ బడుతున్న ఆయన బిడ్డలలో ఆయన ఇచ్చే తుదిమెరుగులు (ఫైనల్ టచ్) ద్వారా క్రీస్తు స్వారూప్యము ఈ లోకానికి ప్రత్యక్షపరచబడుతుంది.

ఆయన బిడ్డలను మత ఆచారాలు అనే బానిసత్వమునుండి క్రీస్తు విడిపించడం మొదలు పెట్టాడు. ఎందుకనగా దేవుడు ఆయన మందిరాన్ని ఆయన బిడ్డలలో కడుతున్నాడు. సంఘము (చర్చ్) కూడా ప్రభువు మహిమను వెల్లడిపరుస్తోంది.

**ప్రకటన గ్రంథము 21 వ అధ్యాయము చదివినట్లయితే, క్రీస్తు సంఘము నూతన యెరూషలేము. అక్కడ క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి ఉండును**. దేవుడు నీలోను, నాలోను మార్పు తీసుకుని రావడం పూర్తి చేసిన తరువాత ఇక అక్కడ సముద్రము (మానవ ఆలోచనలు) ఉండనే ఉండదు. బాగా ఆలోచించండి. సముద్రము అనగా లోక సంబంధమైన మనసు. లేఖనాలు చెప్తున్నాయి, "ద్విమనస్కుడు తన మార్గములయందు అస్థిరుడు, అతడు ముందుకు వెనుకకు ఊగిసలాడును''. అక్కడ ద్వి మనస్కుడు ఉండడు, క్రీస్తు మనసు కలిగినవాడు మాత్రమే ఉండును. **ప్రకటన 21 : 1 "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని, మొదటి ఆకాశము, మొదటి భూమియు గతించి పోయెను. సముద్రమును ఇక లేదు.** ఇది ఎప్పటికి ఉండదు. ఇది శుభవార్త. నీవు జాగ్రత్తగా లేఖనాలను చదివినట్లయితే ఈ విధంగా చెప్తావు. అక్కడ దుఃఖమైనను, వేదనైనను ఉండదు. దేవుడు ప్రతి భాష్ప బిందువును తుడుచి వేయును. ఏడ్చుటకు అవకాశము లేదు. మొదటి సంగతులు గతించి పోయెను. దేవుడు కృపగలిగిన వాడు. ఆయన బిడ్డలలో మొదటి పాత సంగతులను తొలగించి ఆయన మందిరాన్ని కట్టడం ద్వారా ఆయన వాక్యాన్ని నీవు అర్థంచేసుకో గలిగి ప్రభువుతో సంబంధాన్ని, ఆయనలో లోతైన అనభవాన్ని నీవు అభివృద్ధి చేసుకోగలుగుతావు. ఆయన మందిరములో ఆయనకు వలె ఉండని ప్రతీ దానిని ఆయన తీసివేయును. ఇదంతా ఒకే సారి ఆయన జరిగించడు, అలా జరిగితే మన ఆత్మ కృంగిపోతుంది. కాబట్టి ఆయన క్రమంగా ఒక పద్ధతి ద్వారా దీనిని జరిగిస్తాడు. ఆయన మంచికాపరి. నిన్ను నన్ను జీవములోనికి తీసుకు వెళ్ళడానికి ఆయన వచ్చాడు. ఆత్మ నీ మనసులోనిజ్ఞాపకాలను భద్ర పరుస్తుంది. నీకు ఊహ తెలిసినప్పటి నుండి ఇప్పటివరకు ఉన్న రకరకాల జ్ఞాపకాలు భద్రపరచబడి ఉంటాయి.

నీవు అనుభవించిన బాధలు, శ్రమలు, నిందలు, నీవు చేసిన తప్పులు అన్నీ కూడా. అవి మొదటి సంగతులు. తరతరాలనుండి మానవుని ఏ విషయాలైతే క్రిందికి నెట్టి వేసినవో వాటికి మూలమైన వేరు దగ్గరికి వెళ్ళి దానిని దహించి, నూతన పునాది ఆయన వేస్తాడు.

నేను 12 సంవత్సరాల వయసులో బాప్టిస్ట చర్చ్‌లో బాప్తీస్మము తీసుకోవడం నాకు గుర్తు ఉంది. తరువాత యోర్దాను నదిలో బాప్తీస్మము తీసుకున్నాను. అదే నిజమైన బాప్తీస్మము అనుకున్నాను. తరువాత దేవుడు నన్ను తన పరిచర్యలోనికి తీసుకు వచ్చిన తరువాత, ఫ్లోరిడా నుండి ఒక ప్రవక్త రావడం జరిగింది. ఆయన నన్ను కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది. అవి ఏమిటి అంటే, యేసుక్రీస్తు నామములో బాప్తీస్మము పొందావా?, హృదయ సున్నతి పొందావా?, ప్రభువును వివాహమాడావా? ఇవే ప్రశ్నలు యెరూషలేములో ఒక స్త్రీ నన్ను అడుగుట నాకు గుర్తుంది. ఆమె పిచ్చిది అని నేను అనుకున్నాను, నిజానికి అక్కడ ఉన్న వాళ్ళంతా అలానే అనుకున్నారు. ప్రతీ ఉదయము టిఫిన్ సమయంలో ఆమె అవే ప్రశ్నలు వేసేది. మేమందరము కూడా ఆమె క్రొత్త వ్యక్తి అనుకున్నాము. కాని దేవుడు ఆమెను ఉపయోగించుకుని మా మనసుల్లో విత్తనం మొలకెత్తేటట్లు చేశాడు. నేను రెండు సార్లు బాప్తీస్మము తీసుకున్నాను అని ఆమెతో చెప్పాను. నేను ఆమె మాటలు వినలేదు, ఆమె వెళ్ళి పోయింది. కాని ఫ్లోరిడానుండి వచ్చిన ఆ వ్యక్తి ద్వారా మరొక సారి అవే ప్రశ్నలు నేను వినడానికి దేవుడు అవకాశ మిచ్చాడు. నేను దేవుని దగ్గరకు వెళ్ళి, ప్రభువా ఏమిటి ఈ విషయాలన్నీ అని అడిగాను. ఆయన అన్నాడు, జాయిసీ, నీ పునాది సరిగ్గా వేయబడలేదు. నీవు సరియైన బాప్తీస్మము తీసుకోలేదు. నేను నా ఇల్లును లేదా మందిరాన్ని కడుతున్నాను. ఆ మందిరము నా ఆత్మ చేత, నా ఉపదేశాలద్వారా కట్ట బడినట్లయితే అది సరిగ్గా నిలుస్తుంది. జాయిసీ, నీవు కేక్ వండుతున్నప్పుడు దానికి సంబంధించిన వస్తువులను నీవు ఉపయోగించకపోయినట్లయితే అది ఎలా నిరుపయోగమౌతుందో, అలాగే నా ఉపదేశాలననుసరించి నీవు నిజమైన బాప్తీస్మము తీసుకోనట్లయితే నీవు అభివృద్ధి చెందలేవు. నిజమైన మందిరాన్ని నిర్మించడం అంటే అగ్నిలో బాప్తీస్మము పొందుటయే. ఇది ప్రభువు అగ్ని. ప్రభువు అగ్ని వ్యర్థతను అంతటిని దహించి శుద్ధి చేస్తుంది. యేసుక్రీస్తు నామములో బాప్తీస్మము తీసుకొనుట అంటే క్రీస్తు స్వరూపములోనికి బాప్తీస్మము తీసుకొనుటయే. దేవుని ఇల్లు లేదా మందిరము అంటే ఏమీ కాదు గాని క్రీస్తు స్వరూపమే. అలాంటి మందిరాన్నే ఆయన కడుతున్నాడు. నేను అన్నాను, ప్రభువా ఖచ్చితంగా నీవు నీవే. నీవు నిజంగా ప్రేమమై యున్నావు. నీలో నాలో ఆయన్ని ఆయనే చూడాలని ఆశిస్తున్నాడు. ఆయన సంతోషకరమైన దేవుడు, పరిశుద్ధుడు, నీతిమైన దేవుడు, ఆయన పరిపూర్ణుడు, దోషము లేని వాడు, ఆయనలో చీకటి లేదు. ఆయన వెలుగై యున్నాడు.

నా ఆత్మను ప్రభువు స్వాధీనములో ఉంచిన సమయాన్ని నేనెన్నడు మరచిపోలేను. అక్కడ నేను లేను. ఆత్మ రాజ్యములో నేను ఈ అనుభవాన్ని పొందాను. ఆక్కడ నేను విన్నది ఏమిటి అంటే, " నేను సమస్తమును యెరుగుదును, ఆదినుండి అంతము వరకు, నిత్యత్వము వరకు ఉండే విషయాలను నేను చూస్తాను" అనే మాటలు నేను విన్నాను. ఆయన మందిరము పూర్తి చేయబడిన తరువాత ఆయన మహిమ ప్రభావము అక్కడ ఉంటుంది. ఇతరులు చూడలేని విషయాలు నీవు చూడగలవు. ఇతరులు తెలుసుకోలేని విషయాలు నీవు తెలుసుకోగలవు.

యేసుక్రీస్తు దేవుని మనసుతో జన సమూహాల మధ్య ఆయన నడుస్తున్నప్పుడు ఆయనలో తొందరలు, భయాలు, అనుమానాలు, అవిశ్వాసము, ఆతృత, కలత ఇలాంటివేమీ లేవు. ఆయన పూర్తిగా దేవుని మనసుతో నింపబడి యున్నాడు. ఆయన మరణము చేత బంధింపబడి యుండలేదు, జీవముతో నింపబడియున్నాడు. ఇతరులు కలిగియున్న బలము కంటె

అతీతమైన బలాన్ని ఆయన కలిగియున్నాడు. ఆయన సమస్తమును యెరిగినవాడు, సమస్తమును అవగాహన చేసుకుని యున్నాడు. ఆదినుండి అంతము వరకు ప్రతి ఒక్కరి జీవితము గురించి ఆయనకు తెలుసు. ప్రభువు కృపకలిగినవాడు. నేను యేమి చెప్తున్నానో మీరు వింటున్నారా? ఆయన పేతురు యొక్క గందరగోళ స్వభావాన్ని చూశాడు. పేతురు ఏ తెగ నుండి వచ్చాడో, పేతురు యొక్క గుణగణాలు యేమిటో ప్రభువుకు తెలుసు. పేతురు ఎందుకు ఆ విధంగా ఉన్నాడో ఆయన అవగాహన చేసుకున్నాడు. పేతురు ఏ విధంగా మారబోతున్నాడో , పేతురు యొక్క అంతం యేమిటో ఆయనకు తెలుసు. తండ్రి ఆయన బిడ్డలను ఆయన రాజ్యములోనికి తీసుకు వస్తున్నాడు. ఎల్లప్పుడు వారు ఆయన రాజ్యములో నడుస్తారు. నీవు యెప్పటికి బయటకు వెళ్ళక దేవుని ఆలయములో నీవు ఒక స్థంభముగా ఉంటావు. నీవు తుఫానుల చేత కొట్టబడతావు కాని స్థిరముగా నిలువబడుటకు సామర్ధ్యము కలిగి యుంటావు. స్తంభము ఇల్లును గట్టిగా పట్టుకుని ఉంటుంది. కొన్ని సార్లు దేవుడు నీకు చెప్పింది చెయ్యటానికి చాలా కష్టంగా అనిపిస్తుంది. ఇతరులు నిన్ను అర్ధం చేసుకోలేనప్పుడు, నీవు అత్యధికంగా ప్రేమించే నీవారే నిన్ను అర్ధం చేసుకోలేనప్పుడు నీవు చాలా బాధ పడతావు. నీవు ఒక మార్గంలో వెళితే వారు వేరొక మార్గంలో వెళతారు. అయినప్పటికి దేవుడు నీ మీద ప్రకాశిస్తున్నాడు అనే అవగాహనలోనికి వస్తావు. ఆయన సమయము వచ్చినప్పుడు సహజంగా అన్ని దేశాలు ఆయన రాజ్యము లోనికివచ్చి దేవుని మార్గాలను నేర్చుకుంటారు. ఎవరు వారికి బోధిస్తున్నారు?

దేవుని చేత నిర్మించబడిన ఆయన కుమారులు, క్రీస్తు కలిసి వారికి బోధిస్తున్నారు.

**<u>లూకా 6:48 వచనానికి తిరిగి వద్దాం. "బండమీద పునాది". ఇది చాలా ప్రాముఖ్యమైనది. యెషయా గ్రంధంలో ''రండి ప్రభువు పర్వతము యొద్దకు వెళ్ళుదము</u>**". అనేకమంది ప్రజలతో నింపబడిన సంఘాలు అనేకమైనవి ఉన్నాయి. నేను మొదట పరిచర్యకు వెళ్ళినపుడు చాలా ఏడ్చేదానిని. ఒకసారి 50 మంది మా సహవాసంలో ఉండేవారు. అయితే ప్రభువు అన్నాడు, ''నీవు నీ సంఘంలోనుండి కొంతమందిని కోల్పోతున్నావు, ఎందుకంటే నేనే వారిని బయటకు పంపివేస్తున్నాను." అ విధంగానే దేవుడు చేశాడు. భయంకరమైన వారిని, సంఘానికి హానికరమైన వారిని తొలగించి మా సహవాసము చక్కగా పని చేసేటట్టు ఆయన చేశాడు. నేను ఏడుస్తూ అన్నాను, ప్రభువా ప్రశస్థమైన మాటలను, అందమైన సత్యాలను నీవు నాకిచ్చావు.

నేను షాపింగ్‌కు వెళ్ళినప్పుడు, పరుపులు అమ్ముతున్న ఒక వ్యక్తితో నేను మాట్లాడుతుండగా, ఆమె నాతో ఇలా చెప్పింది, నేను ఏ సంఘములోను కూడా నిలువబడలేక పోతున్నాను, బైబిలును అర్ధం చేసుకోలేక పోతున్నాను అని చెప్పింది. మేము అమెతో దేవుని వాక్యాన్ని పంచుకోవటం మొదలు పెట్టాము. ఆమె మరల ఇలా చెప్పింది, తరచుగా గూస్ బంప్స్ నా మీదికి వస్తున్నాయి. అయితే దేవుని వాక్యాన్ని విన్న తరువాత ఇది చాలా సులభమైంది మరియు జీవముతో నిండి ఉంది అని నేను తెలుసుకున్నాను. నీవు నాకు నిరీక్షణ కలిగించావు అని చెప్పి ఆమె నన్ను కౌగలించుకుంది. మేము ఆమెలో ఉన్న భయాన్ని తొలగించాము, ఆమె నిరీక్షణను పొందుకుంది. దేవుడు మనకు ఇచ్చిన విషయాలను ఇతరులతో పంచుకోవాలి. నీవు ఇప్పటికే ఇలాంటి అవకాశమును కలిగియున్నావు. కొంతమంది నీవు చెప్పేది వినడానికి ఇష్టపడక పోవచ్చు. సత్యమును కోరుకొని ఆయన లోనికి వచ్చేవరకు నీవు కూడా అలాగే ఉండి ఉండవచ్చు. కాని నీవు ఆయనలో ఉన్నప్పుడు అనేకమంది ఆయన యొద్దకు రావాలని ఆశిస్తావు. అదే ఆత్మీయ రాజ్యము. ప్రభువు సమయము వచ్చినప్పుడు అనేక మందిని ఆయన మేల్కొలిపి ఆయన రాజ్య సువార్తను అంగీకరించునట్లు చేస్తాడు.

జీవాహారాన్ని వినడానికి వారు వస్తారు.

చివరిగా ఈ మాట నీతో చెప్పున్నాను. నీవు దేవుని మందిరము లేదా ఇల్లు అయివున్నావు. దేవుడు ప్రజలకు బోధిస్తున్నాడు, అయితే వారు ఆయన బోధ నుండి దూరంగా వెళ్ళిపోవడం చూచి ఆయన చాలా కలత చెందుతున్నాడు అని నేను అర్థం చేసుకున్నాను. శుభవార్త ఏమిటంటే, వారు పర్వతములను దాటుకొని దేవుని పొందేవరకు మరల మరల ఆయన వాక్యమును వినవలసి వుంది.

మనందరి యెడల ఆయన కృప ఉండును గాక. దేవునికే మహిమా ప్రభావములు కలుగును గాక.